# మంచి 'మురికి' నీళ్లు

గూడూరు ప్రజల దాహార్తి తీర్చుడానికి మునిసిపాలిటీ సరఫరా చేస్తున్న తాగునీరు తేనీటి రంగులో వుంటుంది. తాగునీటిలో ఎర్రమట్టికి తోడుగా పలు మలినాలు కలిసి కొళాయిల ద్వారా సరఫరా అవుతున్నాయి. వాస్తవంగా చెప్పాలంటే ఈ నీరు కాలకృత్యాలు తీర్చుకోను కూడా ఉపయోగపడదు. కుంభవృష్టి కురుస్తున్నా గూడూరు పట్టణంలో అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా జరగడం లేదు. బాలాజీ కాలనీ, సొసైటీ కాలనీ, మాళవ్యా నగర్‌లు మినహా మిగతా ప్రాంతాలకు మునిసిపాలిటీ మంచినీటిని సరఫరా చేయలేక పోతున్నది. భూగర్భ నీటి మట్టం తగ్గిపోవడం వల్ల కొళాయిల్లో నీరు ఎరుపుగా వస్తున్నాయని ఈ నీటిని తాగడం వల్ల ప్రమాదమేమీ లేదని మునిసిపల్ అధికారులు చెబుతున్నారు. మంచినీటిలో డ్రైనేజి నీళ్ళు కలిసి వస్తున్నా, పురుగులు సైతం కనబడుతున్నా ఈ విధంగా చెప్పడం గూడూరు మునిసిపల్ అధికారులకే చెల్లిందనాలి. గూడూరులో మంచినీటి సరఫరా పునరుద్ధరణకు నూతన పాలకవర్గం శ్రద్ధ చూపిస్తే బాగుంటుంది.

**గూడూరులో...**

## అసౌకర్యాల లిష్ట కావలి ఆర్టీసి బస్టాండ్

కావలి ఆర్టీసి బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు లేకపోవడం వల్ల దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రయాణీకులు ఇబ్బం

తరువాయి 8వ పేజీలో

# ఉదయగిరిలో కాంగ్రెస్ భేరి

ఉదయగిరి నియోజక వర్గంలో జరిగిన సహకార సంఘాల ఎన్నికల్లో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు పునరావృతమయ్యాయి. ఎన్నికలు జరిగిన అన్ని సొసైటీలు చేజిక్కించుకొని కాంగ్రెస్ ఏకపక్ష విజయం సాధించింది. మర్రిపాడు మండలంలోని నందిపాడు, ఉదయగిరి మండలంలోని కొట్టాలపల్లి సొసైటీలు ఏకగ్రీవంగా కాంగ్రెస్ ఖాతాలో చేరాయి. భీమవరంకు ఆరికట్ల గోవిందయ్యనాయుడు, బూదవాడ సొసైటీకి బిజివేముల రవీంద్రారెడ్డి, నందిపాడుకు శ్రీనివాసులునాయుడు, కొట్టాలపల్లికి అక్కి భాస్కర్‌రెడ్డిలు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. రెండవ విడతగా ఎన్నికలు జరిగిన వాటిలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి సొంత గ్రామం దుత్తలూరు సొసైటీలో కూడా కాంగ్రెస్ ప్యానల్ ఘనవిజయం సాధించటంతో అక్కడ ఛైర్మన్ అభ్యర్థిగా కాంగ్రెస్‌కి చెందిన చేజర్ల చలమారెడ్డి ఎన్నికయ్యారు. సీతారాంపురం మండలం మారంరెడ్డి పల్లి

## సొసైటీల్లో మేకపాటి హవా!

సొసైటీకి హోరాహోరీగా జరిగిన పోరులో కాంగ్రెస్ స్వల్ప ఆధిక్యతతో ప్యానల్‌ను గెలిపించుకోగా అక్కడ ముందు ప్రకటించినట్లుగానే పానెం వెంకటరమణయ్య కాంగ్రెస్ తరపున ఛైర్మన్ అయ్యారు. వింజమూరు, కొండాపురం మండల పరిధిలోకి వచ్చే గరిమెనపెంట, వరికుంటపాడు సొసైటీ ఎన్నికలు వివిధ కారణాల వల్ల రాష్ట్ర సహకార మంత్రి వాయిదా వేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అసెంబ్లీ ఎన్నికలు తర్వాత జరిగిన సాగునీటి, సహకార సంఘాల ఎన్నికల్లో ప్రత్యర్థుల ఊసే లేకుండా చేసి ఉదయగిరి నియోజక వర్గంపై ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి తన ఉడుం పట్టును మరింత బిగించారు. సహకార ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యేలు మాదాల జానకిరాం, కంభం విజయరామిరెడ్డిలు 'దేశం' అభ్యర్థుల విజయం కోసం అహరహం శ్రమించినా వారి కష్టం బూడిదలో పోసిన పన్నీరే అయ్యింది. తాజా విజయంతో కాంగ్రెస్ శ్రేణులు సమరోత్సాహంతో ఉరకలేస్తున్నారు.

# మందుబాబులకు ధరల కిక్కు!

నాయుడుపేటలోని బ్రాందీషాపుల వారు సిండికేట్‌గా ఏర్పడి మందుబాబుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. బ్యాగ్ పైపర్ బ్రాండ్ క్వార్టర్ బాటిల్ 39 రూపాయలకు విక్రయించాల్సి వుండగా 45 రూపాయలకు అమ్ముతున్నారు. 63రూపాయలకు విక్రయించాల్సిన మెక్‌డోవెల్ క్వార్టర్ బాటిల్ 70 రూపాయలకు విక్రయిస్తున్నారు. అన్ని బ్రాండ్ల హాఫ్, ఫుల్ బాటిళ్ల రేట్లు కూడా పెంచేశారు. ఇదేమిటని అడిగితే సిండికేట్ అంటూ జబర్దస్తీ ప్రదర్శిస్తున్నారు. ఎక్సైజ్ శాఖాధికారులు బ్రాందీ షాపుల వద్ద నెలసరి మామూళ్లు తీసుకొంటూ ఇవన్నీ తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

# గూడూరు గబ్బు గబ్బు

చిన్నపాటి వర్షం వొస్తే చాలు గూడూరు పట్టణ రోడ్లపై అడుగు తీసి అడుగు వేయలేని స్థితి నెలకొని వుంది. పట్టణంలోని వీధులన్నీ ఇరుకు. దీనికి తోడు రోడ్లన్నీ పూర్తిగా ధ్వంసమై పోయి చిన్నపాటి వర్షాలకు కూడా మురుగు కాల్వలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ సమయంలో రోడ్లపై నడిచే పాదచారులపై వాహనాలు మురికి నీటిని చిమ్ముతూ ముందుకు పోతున్నాయి. మురికి నీరు చేరిన సమయంలో రోడ్లపై గుంటలు మిట్టలు తెలియక వాహనాలపై వెళ్లే వారు క్రిందపడి గాయపడుతున్నారు. గూడూరులో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరై వున్నాయి. పనులు చేపట్టేలోగా ఎప్పటికప్పుడు రోడ్ల మీద చెత్త తొలగింపు, డ్రైనేజీల శుభ్రం వంటి చర్యలు చేపడితే ఈ సమస్య కొంతయినా పరిష్కారమవుతుంది.

## వేదాంత ధోరణిలో మాట్లాడుతున్న ఎమ్మార్వో!

బుచ్చిరెడ్డిపాళెం ఎమ్మార్వో ఉమాదేవి ఇటీవల వేదాంత ధోరణికి అలవాటు పడింది. కింది స్థాయి సిబ్బంది చేసే ప్రతి పనిని ...

తరువాయి 8వ పేజీలో



# అభివృద్ధి పథంలో నెల్లూరు కార్పొరేషన్



| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| శ్రీమతి పనబాక లక్ష్మి | శ్రీ ఆనం వివేకానందరెడ్డి | శ్రీ ఆదాల ప్రభాకర‌రెడ్డి | శ్రీ ఆనం రామనారాయణరెడ్డి | శ్రీమతి పులిమి శైలజ | శ్రీ ఎం.రవిచంద్ర, ఐఎఎస్ | శ్రీ మాదాల వెంకటేశ్వర్లు |
| కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి | శాసనసభ్యులు, నెల్లూరు | శాసనసభ్యులు, సర్వేపల్లి | శాసనసభ్యులు, రాపూరు | మేయర్ | కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ మరియు స్పెషల్ ఆఫీసర్ | డిప్యూటీ మేయర్ |



| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| మందవ రాణి | షేక్ మస్తానమ్మ | ఇద్రి మంజుల | సంక్రాంతి కళ్యాణ్ | పి.ఓంప్రకాష్ | కిన్నెర ప్రసాద్ | కె.శేషయ్య | లలిత మహిపాల్ | ఉషారాణి | వై.వి.సుబ్బారావు |
| కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ |
| 1వ డివిజన్ | 2వ డివిజన్ | 3వ డివిజన్ | 4వ డివిజన్ | 5వ డివిజన్ | 6వ డివిజన్ | 7వ డివిజన్ | 8వ డివిజన్ | 9వ డివిజన్ | 10వ డివిజన్ |



| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| కె.కొండమ్మ | కోటంరెడ్డి సంధ్య | వి.లలితారామ్ | యు.ఆదిశేషయ్య | టి.అనూరాధ | యు.కేశవరావు | ఎ.వి.రాణి | శివగిరి చక్రవర్తి | ఎస్.రమాదేవి | పి.సుధాకర్ |
| కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ |
| 11వ డివిజన్ | 12వ డివిజన్ | 13వ డివిజన్ | 14వ డివిజన్ | 15వ డివిజన్ | 16వ డివిజన్ | 17వ డివిజన్ | 18వ డివిజన్ | 19వ డివిజన్ | 20వ డివిజన్ |



| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| వి.రజని | కె.తిరుపతినాయుడు | మేకల నరేంద్రరెడ్డి | షాహినా బేగం | సిహెచ్.సుభాషిణమ్మ | ఎస్.పెంచలరెడ్డి | ఆర్.వెంకటజ్యోతి | ఎం.కామాక్షి | స్వర్ణా వెంకయ్య | ఎం.శాలిని |
| కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ |
| 21వ డివిజన్ | 22వ డివిజన్ | 23వ డివిజన్ | 24వ డివిజన్ | 26వ డివిజన్ | 27వ డివిజన్ | 28వ డివిజన్ | 29వ డివిజన్ | 30వ డివిజన్ | 31వ డివిజన్ |



| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| మదన్‌మోహన్‌రెడ్డి | భానుశ్రీ | టి.వెంకటేశ్వరరావు | పిండి సురేష్ | సి.నరసింహారావు | పి.రూప్‌కుమార్ | జరీనా సుల్తానా | పి.రామకృష్ణారెడ్డి | ఎ.జయకుమార్‌రెడ్డి | ధర్మవరపు సుబ్బారావు |
| కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ |
| 32వ డివిజన్ | 33వ డివిజన్ | 34వ డివిజన్ | 35వ డివిజన్ | 36వ డివిజన్ | 37వ డివిజన్ | 39వ డివిజన్ | 40వ డివిజన్ | 41వ డివిజన్ | 42వ డివిజన్ |



| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| చిన్న పెంచలయ్య | సందాని బాషా | దువ్వూరి శరత్చంద్ర | కె.వెంకటసుధీర్ | కప్పిర శ్రీనివాసులు | దారా మరియమ్మ | మునాఫ్ | కత్తి శ్రీనివాసులు |
| కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ | కార్పొరేటర్ |
| 43వ డివిజన్ | 44వ డివిజన్ | 45వ డివిజన్ | 46వ డివిజన్ | 47వ డివిజన్ | 48వ డివిజన్ | 49వ డివిజన్ | 50వ డివిజన్ |

## నగర పాలక సంస్థలో జరుగుతున్న అభివృద్ధి పనులు

- రూ. 309.51 లక్షలతో 10 రహదారుల నిర్మాణం.
- రూ. 123.32 లక్షలతో డ్రైయిన్స్ నిర్మాణం.
- రూ. 153.32 లక్షలతో రహదారులు వెడల్పు చేయుట.
- రూ. 35.00 లక్షలతో పార్కుల అభివృద్ధి.
- రూ. 28.00 లక్షలతో రోడ్డు జంక్షనుల అభివృద్ధి.
- రూ. 790.00 లక్షలతో నగర తూర్పు ప్రాంత ప్రజలకు రాజీవ్ త్రాగునీటి సరఫరా ప్రారంభం.
- డోర్ టు డోర్ గార్బేజీ సేకరణ ప్రారంభం
- ఉపాధి పథకం క్రింద 300 మంది లబ్దిదారులకు డా॥ రెడ్డీస్ ఫౌండేషన్ వారి సహకారంతో శిక్షణా కార్యక్రమం ప్రారంభం.
- APSUSP B-MAPP - రూ.429.00 లక్షలతో 19 పనులు నిర్మాణం.
- APSUSP C-MAPP - రూ.603.00 లక్షలతో 12 ప్యాకేజీ పనులు ప్రారంభం.
- CIIP క్రింద రూ.100.00 లక్షలతో 5 ప్యాకేజీ పనులు ప్రారంభం.
- BPL క్రింద పేద ప్రజలకు 1000 కొళాయి కనెక్షన్లు మంజూరు.
- 222 వృద్ధాప్య పింఛన్లు, 207 వితంతు పింఛన్లు మంజూరు.
- రూ.102 కోట్లతో ఇందిరా జలనిధి పనులు (SS Tank)
- తూర్పు ప్రాంత ప్రజలకు రాజీవ్ త్రాగునీటి పథకం రెండవ దశ ప్రారంభం.

దీపావళి ప్రజల జీవితాల్లో సిరిసంపదలు,
సుఖశాంతుల వెలుగు దివ్వెలు
వెలిగించాలని కోరుకుంటూ నెల్లూరు
ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు
సమర్పించుకొంటున్నాము.



**ఎస్.చార్లెస్ ఉమాపతి,**
M.A. (Pol.), M.A. (His.), B.D.,
కమీషనర్, నెల్లూరు కార్పొరేషన్

No. PMG / VJ / 9 - 8 / 03

# మూడు ముక్కలౌతున్న తెలుగుదేశం



నెల్లూరు వారథి వద్ద వుధృతంగా ప్రవహిస్తున్న పెన్నా

తెలుగుదేశం పార్టీ మూడు ముక్కలౌతున్నది. పార్టీలో తిరుగుబాట్లు వచ్చి కాదు; పార్టీ నేత నిర్ణయం వల్ల. రాష్ట్రంలో అమలు జరుగుతున్న నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణం తెలుగుదేశం పార్టీని పెడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. వైఎస్ రాజశేఖరరెడ్డి అనుకున్న ప్రకారం ఈ ప్రాజెక్టులను కట్టించగలిగితే తమ పార్టీకి మరొక ఎన్నికలో కూడా పుట్టగతులు వుండవన్న నిజం చంద్రబాబుకు బాగా అర్థమైంది. జనంలో వాటి పట్ల రోజు రోజుకూ విశ్వాసం పెరిగి పోతున్నది. రాజశేఖరరెడ్డి ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాడు అన్న ప్రచారం ముందు, ఆ ప్రాజెక్టులలో రాజశేఖరరెడ్డి వందలాది కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నాడు అన్న ఆరోపణలు విన్పడకుండా పోతున్నాయి. ఈ చిక్కు సమస్యను ఎట్లా అధిగమించాలా అని తలపట్టుకుని వున్న చంద్రబాబుకు పోతిరెడ్డిపాడు సమస్య ఇంకా పెద్ద చీకాకుగా పరిణమించింది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి నీటి విడుదల పరిణామాన్ని 11 వేల క్యూసెక్కుల నుంచి 40వేల క్యూసెక్కులకు పెంచడం వల్ల రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు మేలు జరుగుతుంది అన్నది నిర్వివాదాంశం. కృష్ణాలో వరద వచ్చినప్పుడు వెంట వెంటనే తీరు తరలించుకోవడానికి ఇది ఎంతగానో ఉపకరిస్తుంది. అందువల్ల దీన్ని రాయలసీమ తెలుగుదేశం వాదులందరూ బలపరుస్తున్నారు. అయితే అదే సమయంలో దాని పట్ల తెలంగాణా తెలుగుదేశం వాదులలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతున్నది. వైఎస్ రాజశేఖరరెడ్డి తెలంగాణాకు అన్యాయం చేస్తున్నాడు అన్న ఆందోళనతో టిఆర్ఎస్ ముందుకు వెళుతున్నదని; ఇప్పటికే ఈ జిల్లాలలో బలహీనంగా వున్న తమ పార్టీ ఈ ఉద్యమాన్ని నడిపించక పోతే అసలే అదృశ్యమై పోయే ప్రమాదం వుందన్నది దేవేంద్రగౌడ్ వంటి వారు ఆందోళన చెందుతున్నారు. తాము కూడా పోటీపడి తెలంగాణా ప్రాజెక్టుల కోసం, పోతిరెడ్డిపాడు వంటి సమస్యల మీద ఆందోళన చేయక తప్పదన్నది వారి

> నీటి ప్రాజెక్టుల నిర్మాణం జరిగితే పార్టీకి పుట్టగతులుండవన్న భయం ఆవరించింది.

వాదన. మరొక ప్రక్క కోస్తా జిల్లాలలో కూడా రాజశేఖరరెడ్డి జలయజ్ఞం నిర్ణయాల మీద రకరకాల అనుమానాలు ప్రచారం అవుతున్నాయి. తెలుగుదేశం తరపున వాటిపై ఉద్యమం రేకెత్తించకుండా వూరకుంటే తాము రాజకీయంగా నష్టపోతామని ఆ జిల్లాల వారు గొడవ చేస్తున్నారు.

మూడు ప్రాంతాల నుంచి వస్తున్న ఈ వత్తిడిని తట్టుకోవడం చంద్రబాబుకు కష్టంగా మారుతున్నది. ఏమి చేయాలో అర్థం కాక, ఎవరికి వారు తమ తమ జిల్లాల ప్రయోజనాల కోసం ఉద్యమాలు చేసుకోవచ్చు అని అంగీకారం తెలిపారాయన. తాను ఎక్కడా ఈ విషయాలు మాట్లాడనని, ఎవరికి వారు ఉద్యమాలు నడుపుకోవాలని సూచించారట. దానితో తెలుగుదేశం పార్టీ మూడు ముక్కలుగా మూడు ప్రాంతాలలో ఉద్యమాలు మొదలు పెట్టబోతున్నది. దానివల్ల రాజకీయంగా వచ్చే పరిణామాలు ఏమిటి అన్నది ఎవరికీ అర్థం కావడం లేదు. అది పార్టీకి మేలు చేస్తుందా, కీడు చేస్తుందా అన్నది కూడా ఆలోచనకు అందడం లేదు.

## థర్మల్ స్టేషన్

మొదటి పేజీ కొరవ

టం చేపట్టక తప్పదని జెన్‌కో అధికారులను హెచ్చరించాడు శ్రీనివాసులురెడ్డి.

కోవూరు థర్మల్‌స్టేషన్ మూసి వేయాలన్న నిర్ణయం చంద్రబాబు హయాంలోనే జరిగిపోయింది. ప్రయివేటు విద్యుత్ కర్మాగారాల మీద మోజు పెంచుకున్న చంద్రబాబు ప్రభుత్వ రంగంలోని చిన్న చిన్న ప్రాజెక్టులన్నీ మూసివేయాలని నిర్ణయం తీసుకున్నాడు. అందుకోసం ఒక టెక్నికల్ కమిటీని నియమించి, వారి చేత ఆ సిఫార్సు చేయించాడు. అప్పుడు నడక మొదలు పెట్టిన ఆ ఫైల్ మీద వైఎస్ సంతకం చేశాడే తప్ప, ఇది ఆయన నిర్ణయం కాదు. చంద్రబాబు మహిమ వల్ల టెక్నికల్ కమిటీ సిఫార్సు చాలా గట్టిగా వచ్చి వుంది. అయితే వాస్తవం ఆలోచించి చూస్తే మాత్రం దీన్ని మూసి వేయవలసిన అవసరం ఎంతమాత్రం లేదు. దీనివల్ల ప్రభుత్వానికి వస్తున్న నష్టం ఏమీ లేదు. రైలు పట్టాలకు అత్యంత సమీపంలో వున్న ఈ విద్యుత్ కేంద్రం నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసి, రైల్వేలకు అమ్మితే చాలా లాభాలు వస్తాయని నిపుణులు చెప్తున్నారు. కృష్ణపట్నం విద్యుత్ కేంద్రం వచ్చినా దీనిని నడిపించవచ్చు. దానికి కావలసింది డబ్బు కాదు; రాజకీయ నిర్ణయం. ముఖ్యమంత్రి తలుచుకుంటే కోవూరు విద్యుత్ కేంద్రానికి మళ్లీ ప్రాణం వస్తుంది. ఆయన వద్దు అనుకుంటే దానికి ఉరి పడి పోతుంది. అధికారులు ఇప్పటి వరకు ఉరి తీసే తలారుల వలెనే పనిచేస్తున్నారు.

ఇది ఒక్క పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సమస్య కాదు. జిల్లాలోని తతిమా ఎమ్మెల్యేలు, ఎమ్పీలు సమిష్టిగా పోరాటం చేయవలసిన అవసరం వుంది. కొత్తగా ప్రాజెక్టులు, పరిశ్రమలు తెచ్చే సత్తా మన ఎమ్మెల్యేలలో ఒక్కరికీ లేదు. కనీసం వున్న వాటిని మూత పడకుండా చూస్తేనైనా ఓట్లు వేసిన ప్రజలకు ఎంతో కొంత మేలు చేసిన వారౌతారు.

సంతపేట JVR టెక్స్‌టైల్స్ వారి
దీపావళి, రంజాన్ పండుగల రియల్ ఆఫర్
ఫ్యాన్సీ శారీస్, వర్క్‌శారీస్, డ్రస్ మెటీరియల్స్‌పై
50% డిస్కౌంట్
రంజాన్ సందర్భంగా పెట్టుబడి వస్త్రాలు హోల్‌సేల్ రేట్లకే (రూ.60/- నుంచి రూ.150/- వరకు) లభించు ఏకైక షోరూం
JVR టెక్స్‌టైల్స్ సంతపేట, నెల్లూరు. ఫోన్: 2331954



శ్రీ దొడ్డ పార్థసారథిరెడ్డి గారు

జననం: 25.08.1930 మరణం: 24.10.2005

## మార్గదర్శికి బాష్పాంజలి

మంచితనం, మానవత్వం, దయాగుణం, త్యాగగుణం
మూర్తీభవించిన అమృతమూర్తి, దైవ సమానులైన

**శ్రీ దొడ్డ పార్థసారథిరెడ్డి గారి**

(S/o లేట్ దొడ్డ వరదారెడ్డి, బుచ్చిరెడ్డిపాళెం, నెల్లూరు జిల్లా.)

మరణం మాకు తీరని లోటు.
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెల్పుతూ,
బాష్పాంజలి ఘటిస్తున్నాం.

కె.బాలకృష్ణారెడ్డి - విజయలక్ష్మి
కె.అనిల్‌రెడ్డి - మహతి (U.S.A)
కె.నవీన్‌రెడ్డి - సరిత (U.S.A)

సాయిఆశ్రిత్, శ్రీలాస్య, తనీష

Edited, Printed and Published by N. Dolendra Prasad, Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.